# ఆంధ్రుడా

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

మగధ పాలించావు, జావాసమాత్రాల మొగరవేశావు నీ జయపతాక
తరతరా లనుభవించావు కేరళచోళ పాండ్యరాజ్యాల లక్ష్ముల పసందు
తొంగిచూసిన గండు తురకల తలపళ్లు దుళ్లగొట్టేశావు తరిమి తరిమి
వదలగొట్టా వొడ్డెరాజుల బిడ్డల్ల బూది పోర్లించి నెత్తురుల ముంచి,
సర్వతంత్రస్వతంత్రుడ వెరగ వెపుడు-సాటివారలమొకే భావదాస్యవృత్తి;
ఆంధ్రుడా! సంప్రదాయవిరుద్ధ మైన-చచ్చు ఔదార్య మిది యిప్పు డేమి టోయి?

---

# చాటువులు

ఉదయరాజు శేషగిరిరావు

పురుషకారము:

చేయఁగల పనులన్నియుఁ జేసి తుదకు-ఫలము సుంతయు లేకున్న ప్రాప్తియనుచుఁ
దలఁప నగుగాని, మొదటఁ బ్రయత్నంబు కొంత-యేని సేయక విధిదూఱ నేల నరుఁడు?
కర్మమున వ్రాసియున్నచోఁ గల్గునెల్ల-కార్యములని యూరకయుంట ఖలమతంబు-
అడవిలోఁ దిరుగక గుహా నాఁకలిగొని-పరితపించు సింహంబున కెర గలుగునె?

శైశవము:

ఎంతవఱకు నరుని కీ జగమందున--తల్లిదండ్రు లుసురు దాల్చియుంద్రు;
అంతవఱకు నతని కాపద యుండదు-వారుపోవు వెనుక వచ్చు ముప్పు.
బాల్యమున నెన్నిచిక్కుల పాలుపడిన-"ప్రాపుగలదుగదా పెద్దవారిది"యని
మానవుఁడు మనమున మానుమనికితంబుఁ-గాని యసహాయుఁడై చింతఁగడచు టెట్లు?

తల్లిదండ్రుల కల్లారు బెల్లమగుచు-నిగనిగని గరగరికలకునగని యగుచు
ముద్దు గొనముల రతనాలమూట యగుచు-నెట్టిపాప మెఱుంగని పట్టి మేలు.
దృష్టియుగమున కతిథులై తేజరిల్లు-నట్టి జనరాండ్రబల్మిఁ జేపట్టి మిగుల
వాడికలకెల్ల గుఱియగునట్టి యువకు-బ్రతుకు తానొక్క బ్రతుకె ప్రపంచమునను.

సరస్వతి:

యా మందార శరత్పయోద మిహికా గంగాతరంగాంబుర
ట్ప్రాలేయాంశు పటీర హీర సితరుగ్ధిక్కారి వాసోయుతా;
యా పద్మాసన హృత్సరోవరము హాః క్రీడ న్మరాళాంగనా
సా వాణీ కరుణారసార్ద్రహృదయా సామాజికాన్ పాతు వః.

విష్ణువు:

భాగీరథీ సలిల పూతపదం శుభాంగం-క్షీరాబ్ధిజా హృదయ పంకజ మత్తభృంగం
తాపింఛ హాసి మృదుమంజుల నీలదేహం-వైకుంఠనాథ మధునా నితరాం భజేఽహం.

---